RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి99 పేజీలు 04 మంగళవారం23సెప్టెంబర్2025



## కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం.

మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం, రైతుల జీవితాల్లో వెలుగులు తెచ్చింది, కాళేశ్వరం ప్రాజెక్టుతోనే ఆయిల్‌పామ్ సాగవుతుంది. కేసీఆర్ చేపట్టిన పాలమూరు, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుల ఫలితంగా తెలంగాణలో ఆయిల్‌పామ్ పంట సాగుకు అనుకూలంగా మారింది" అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు.కేసీఆర్ హయాంలో సాధించుకున్న తెలంగాణ%ొ% నేడు కాంగ్రెస్ హయాంలో సర్వరోగంగా తయారైందన్నారు. ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే%ొ% కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు




## డిజిటల్ పరిపాలన

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రభుత్వ పరిపాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని, త్వరలో ఈ వ్యవస్థను దేశం మొత్తం అమలు చేసేందుకు అస్కారం ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఐబిఎం, టిసిఎస్, ఎల్ అండ్ టి సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు.

## సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వొచ్చింది.రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే.





## సభలకు వచ్చే జనమంతా ఓటేయరు

మన సాక్షి గొంతుక డెస్క్ నటుడు-రాజకీయ నాయకుడుకమల్ హాసన్ మాట్లాడుతూ, "జనసమూహాలు ఓట్లుగా మారవు" అని వ్యాఖ్యానించారు, ఈ సూత్రం తనతో సహా భారత రాజకీయాల్లోని అన్ని నాయకులకు వర్తిస్తుందని అన్నారు.తమిళనాడు రాజకీయ రంగంలో విజయ్ సంచలనం సృష్టిస్తున్న సమయంలో, అతని కి మద్దతు తెలుపుతూ వేలాది మంది ర్యాలీలతో పాల్గొంటున్న సమయంలో ఈ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారాయి.



## పెద్దోళ్లను వదిలి పేదలపై ప్రతాపమా

మన సాక్షి గొంతుక డెస్క్ హైడ్రా కూల్చేవేత బాధితులైన పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, రూ. 50 వేలు సాయం అందించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. కూలీ చేసుకొనే వాళ్ల ఇళ్లను కూల్చేస్తూ హీరోయిజం చూపిస్తున్నారా? అని మండిపడ్డారు. ఎకరాల కొద్దీ పెద్దవాళ్లు చేసిన కబ్జాలు ప్రభుత్వానికి కనబడటం లేదా? అని..ముందు వాటిని కూలగొట్టండని కవిత డిమాండ్ చేశారు. పేదవాళ్ల భూములు మాత్రమే ప్రభుత్వానికి కనబడుతున్నాయా? అని నిలదీశారు. పేదలకు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి ఉసురు తాకుందన్నారు.

## మాజీ డీఎస్పీ నళిని ఆదుకుంటాం..

మనసాక్షిగొంతుకడెస్క్ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డినళినిఇష్యూపైస్పందించారు. యాదాద్రిభువనగిరిజిల్లాకలెక్టర్హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీడీఎస్పీనికలిశారు.యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు.



## సింగరేణి కార్మికులకు దసరా బోనస్

మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణిలో పనిచేస్తున్న 71 వేల మంది కార్మికులకు రూ.819 కోట్లు దసరా బోనస్‌గా ప్రకటిస్తున్నామని, ఇందులో 41 వేల పర్మినెంట్ కార్మికులు ఒక్కొక్కరికి రూ.1,95,610లు, 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5500 చెల్లించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాను సీఎంతో కలిసి ప్రకటించారు.





## మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి నల్గొండ జిల్లాఅడవిదేవులపల్లి మండలం గోన్య తండా కి చెందిన పాతులోతు దస్సి అనారోగ్యంతో అకాలమరణం చెందడంతో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మరియు బి ఎల్ అర్ బ్రదర్స్ తరుపున 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసు తో చెక్కుల మంజూరు.అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు మిత్ర బృందం.ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు.రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో రూ. 92,000 విలువైన 2 చెక్కులను లబ్ధిదారులు పెరుమాల లక్ష్మి రూ 60,000,నందిగాం నాగేష్-రూ 32,000వేల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరివ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి,మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్,బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న మారపోగు మరియమ్మ మృతి చెందింది.వారి దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మధిర మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పార్శపు ఏనూక మాదిగ, రాయబారపు దాసు మాదిగ,కూరపాటి సురేష్ మాదిగ,మేసు పోగు ఇర్మియ మాదిగ, దోర్నార ఆంజనేయులు, మాదిగ,ఎస్.కె రంజాన్ సాహెబ్,ఎండి జమీర్ గుమ్మడి రామారావు,రాయబారపు దేవా మాదిగ ఎమ్మార్పీఎస్ మడిపల్లి గ్రామ కమిటీ మరియు మధిర మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ





షాద్ నగర్. సెప్టెంబర్ 22(మన సాక్షి గొంతుక)కొండారెడ్డిపల్లి గ్రామం, శనివారం:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు.సోమవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామ మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తరతరాల నాటి నుంచి మన తెలంగాణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా గౌరవం ఇస్తూ, బోనాలు, బతుకమ్మ పర్వదినాలలో మహిళలను ఆరాధించడం మన సంప్రదాయం, గౌరవానికి సూచిక అని గుర్తుచేశారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు, తెలంగాణ రాష్ట్ర పర్వదినాలలో ముఖ్యమైన దసరా రోజున తెలంగాణ ఆడపడుచులంతా సంతోషంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మన ప్రాంత పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చినట్లు పేర్కొన్నారు.అనంతరం, ఎక్కడ మహిళలు సంతోషంగా, స్వేచ్ఛగా ఉంటారో ఆ ప్రాంతంలో లక్ష్మీ కళకళలాడుతుందని, దేవతలు సంచరిస్తారనే నమ్మకం ఉందని చెప్పారు. గ్రామ మహిళల సంతోషం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ సొంత ఖర్చుతో బతుకమ్మ చీరలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఈట గణేష్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, అల్వాల సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాజిద్, మాజీ కో ఆప్షన్ నెంబర్ జమాల్ ఖాన్, పీఎస్ఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పీ. అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు బాలరాజ్, నవీన్ వెంకటేష్, దశరథం, యాదయ్య, శ్రీను, రాజు, రామ్ రెడ్డి, కంచుకోట బాలరాజు తదితరులు.గ్రామ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్ర బృందం ఉదయ్ కుమార్, దశరథం, అరవింద్, శేఖర్, రామకృష్ణారెడ్డి, శ్రీశైలం, లింగం, రాములు, ఆసిఫ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణాకర్, ఆగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కటారి కి ప్రత్యేక ఆహ్వానం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో విజయ దుర్గ సేవాసమితి వారు దుర్గాదేవి అమ్మవారి నవ రాత్రి ఉత్సవాల కు మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు,కవిత వారిని ప్రత్యేక ఆహ్వానించడం జరిగింది.వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కృప కటాక్షాలు ఉండాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమం లోవిజయదుర్గా సేవ సమితిసభ్యులు విశాల్ ఆదిత్య రావు, రాజా శేఖర్ రెడ్డి,మద్దూరి నవీన్, అంకం గణేష్ , ఆవుల ప్రవీణ్, భారత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధి తో పాటు పర్యావరణ పరిరక్షణ, ప్రజల హక్కులు తప్పనిసరి

## ముంబై సమీక్షా సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//ముంబైలో జరిగిన సమీక్షా సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్‌టిపిసి, ఇండియన్ ఆయిల్, మహారాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఎంపీ సి బి) ఉన్నతాధికారులు పాల్గొని పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భద్రతపై చర్చలు జరిపారు.ఈ సందర్భంలో ఎంపీ మాట్లాడుతూ %-% రామగుండం ప్రాంతంలో గాలి కాలుష్యం (ఏ క్యూ వన్ 200కి మించి ఉండటం), విద్యుత్ కేంద్రాల కోసం భూములు కోల్పోయిన కుటుంబాల పునరావాసం%-%పునర్నిర్మాణం (ఆర్ ఎన్ ఆర్) సమస్యలు, ఎన్‌టిపిసిలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం, ఇటీవలి పైప్‌లైన్ బర్స్ ఘటన వంటి అంశాలన్నీ బలంగా ప్రస్తావించారు. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం రాజీకి గురి అవ్వడం అస్సలు సహించబోమని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు శుభ్రమైన గాలి పీల్చే హక్కు, సురక్షిత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు అని ఎంపీ వంశీకృష్ణ గుర్తు చేశారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా సుస్థిరమైన పద్ధతులు, కఠినమైన కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేస్తూ “ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి పరిశ్రమల అభివృద్ధి చేయకూడదు. శుభ్రమైన గాలి, సురక్షితమైన పర్యావరణం మీద ఎలాంటి రాజీ ఉండదు. భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయడం, స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడం మా మొదటి ప్రాధాన్యం” అన్నారు.కేంద్రం%-%రాష్ట్రం, పరిశ్రమలు, నియంత్రణ సంస్థలు కలసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి%-%పర్యావరణ పరిరక్షణ%-%ప్రజా హక్కులు ఒకే దారిలో సాగుతాయని ఎంపీ పిలుపునిచ్చారు.



## ఐదు సంవత్సరాల విగ్రహా దాత..

## మొదటి పూజ కార్యక్రమం..

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో గత సంవత్సరం నుంచి అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారిని పెట్టడం జరుగుతుంది . అందులో భాగంగా రెండో సంవత్సరం దుర్గామాత అమ్మవారిని ఇప్పించడం జరిగింది అదేవిధంగా ఐదు సంవత్సరాలు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం మొదటి పూజ చేయడం జరిగింది ప్రస్తుత సంవత్సరంలో కూడా మొదటి పూజ నిర్వహించడం జరిగింది అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలందరికీ ఉండాలని బూర్గుల నవీన్ కుమార్ తెలియజేయడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ముదిరాజ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, తెలంగాణ జాగృతి నాయకులు పల్నాటి నరేష్, ఆయిలా శివ గౌడ్, బొమ్మ దేవేందర్, కుండే వెంకటేష్, గాజులపల్లి నరసింహ మాజీ వార్డ్ సభ్యులు, తోట్ల నరసింహ, తోట్ల శ్రీకాంత్, గణపురం రాజు, గాజులపల్లి రాజు, మహేశ్వరం హరేందర్, నత్తి నరేందర్, గొల్లూరి నరేందర్, హరేందర్, మైలా నరేష్, మహేశ్వరం శ్రీకాంత్, దారా సిద్ధులు, కొమ్ము అనిల్, దారా సురేష్, పసుపుల వెంకటేష్, మరియు మహిళా భక్తులు చిన్నారులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా... బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

# కార్మిక సంఘం నాయకుల్లారా స్టేజీలకే పరిమితమా మీ మాటలు




మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//కేవలం 5500 లాభాల వాటా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమేపల్లెత్తు మాట కూడా ప్రస్తావించని పెద్దలారా సింగరేణిలో మేము లేమా మేము బానిసలమ్మ ఏ హక్కు మాకు రాదా నోచుకోమాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయములో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం 5500 వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నాం ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చి 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా ఎంగిలి మెతుకుల్లాగా 5500 రూపాయలు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తునాం




**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను కలిసిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ సంజయ్ రెడ్డి**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఇంచార్జీ ఆకుల సంజయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో క్లినికల్? ఎస్టాబ్లిష్?మెంట్? యాక్ట్ 2010, డిజిటల్ అరెస్ట్ గురించి చర్చించినట్టు తెలిపారు.



## టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ పీస్ అవార్డు-2025

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:)అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ పీస్ అవార్డు%-%2025 లభించింది.ఆదివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జంగారెడ్డికి ఈ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన జంగారెడ్డి విద్యార్థులు,యువత హింసను విడిచి శాంతి మార్గంలో నడిచి దేశ సమైక్యత,రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ నగరం శాంతి,సామరస్యానికి ప్రతీక.కుల మత భేదాలు మరచి అందరూ ఐక్యంగా ముందుకు సాగాలి అని అన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజనారాయణ ముదిరాజ్ తన సందేశంలో గాంధీ ఆలోచనలను అనుసరించడం ద్వారానే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు.మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ కృష్ణ నాయక్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు రాకేష్ గౌడ్,జి.వేణుగోపాల్,బిచ్చుకారి సూర్య,ఢిల్లీ శివకుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.వివిధ మండలాల నుంచి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై జంగారెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు.



## సైబర్ వారియర్స్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్‌వారియర్స్ తో సమావేశం నిర్వహించారు (టీజీ సి ఎస్ బి )హైదరాబాద్ అందించిన టీషర్టు సైబర్ వారియర్స్ కు అందజేశారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సైబర్ బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ఇటీవల జాతీయ లోక్ అదాలత్లో 134 సైబర్ కేసులలో ?41,81,824/- బాధితుల ఖాతాలకు రిఫండ్ అయ్యేలా కృషి చేసిన నలుగురు సైబర్ వారియర్స్కు ప్రశంసా పత్రాలు అందజేశారు ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ సీసీపీ ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి సీసీ హరీష్ సైబర్ వారియర్స్ పాల్గొన్నారు



## అమీర్‌పేట్‌లో ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠా

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో.. ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్టా పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి గ్రామ పెద్దలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ:-గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంచుతాయి,యువత సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి అని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో గలస్థానిక జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నర్సింగ్ శ్రీనివాసరావు కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ గురించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు నిర్వహణ కోసం విద్యార్థులను సంసిద్ధం చేయడం జరిగింది.ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని.స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ అంతోటితిరుపతిరావు,అధ్యాపకులుజోనాతాన్‌బాబు,రాజేంద్రకుమార్,లక్ష్మీ కాంతం,రామకృష్ణ ,రమేష్,రాజేందర్,ప్రియ కుమార్ రెడ్డి,ఏ యు యం కృష్ణ, శాంతిప్రియ,గ్రంథ పాలకులు ఏ మోహన్,యు డి సి మదర్, జస్వంత్,అరుణ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామానికి చెందిన నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నవదుర్గ యూత్ సభ్యులు దుర్గ మాత ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారు కొలువుదిని మొదటి రోజు బాలా త్రిపుర సుందరి నవదుర్గ యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా, యువతకు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తెలుస్తాయి.ఈ ఉత్సవాల ద్వారా, ప్రజలు భక్తి, సంప్రదాయం సంస్కృతిని స్ఫూర్తిగా తీసుకుంటారు నవదుర్గ యుత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గ యుత్ సభ్యులు పాల్గొన్నారు



## ముంపు ప్రాంతాలలో పర్యటించిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు అందెల

గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ గ్రామంలో గల సాయి దుర్గా కాలనీ, బృందావన్ కాలనీ,పంచాయతీరాజ్ కాలనీ,శ్రీనివాసపురం కాలనీ,గడ్డం ఎన్క్లేవ్,ఆదిత్య నగర్ కాలనీలు గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా మునిగిపోయి తాగునీరు,మురుగు కాలువల నిర్వహణ లేని పరిస్థితుల్లో ఇండ్లలోకి నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి ఈరోజు ఉదయాన్నే రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ఆయా కాలనీలలో పర్యటించారు.స్థానిక ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గతంలో బిర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించాయని...గతంలోనూ ఇప్పుడు ఏ ప్రభుత్వం ఉన్న వర్షాకాలం వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం బడంగ్ పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కి ఫోన్ చేసి పరిస్థితిని వివరించిన శ్రీరాములు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నివారణ చర్యలు తక్షణమే ప్రారంభించాలని స్పష్టం చేశారు.కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్,గడ్డం లక్ష్మా రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి,జంగా రెడ్డి,కార్యదర్శి మంజులా రాణి,కోశాధికారి జనార్దన్ రెడ్డి,బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పర్యటించారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం23సెప్టెంబర్2025



# మానవత్వాన్ని చాటుకున్న సమతా ప్రకాష్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మరణ వార్త తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మాట్లాడుతూ.. అమీర్పేట్ గ్రామానికి చెందిన కల్వకోలు మైసమ్మ కల్వకోల్ మైసమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అంటూ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం చేసి మహిళ అధ్యక్షురాలు తన మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మహేశ్వర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది



## హనుమాన్ నగర్ వాసులకు ఇంటి పట్టాలు ఇప్పిస్తా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మన సాక్షి గొంతుక. రాజేంద్ర నగర్రాజేంద్రనగర్, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హనుమాన్ నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు కేటాయించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.సోమవారం హనుమాన్ నగర్ వాసులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. అధికారులు ఇటీవల స్థలాలను పరిశీలించారని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హనుమాన్ నగర్లో నివసించే ప్రతి ఒక్కరికీ పట్టాలు కేటాయించాలనే అంశాన్ని ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించానని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉన్నారని తెలిపారు.అధికారులు పేదలకు న్యాయం చేయడానికే స్థలాలను పరిశీలిస్తున్నారని స్పష్టం చేశారు.స్థానికులకు భరోసా ఇస్తూ "ఎవరూ ఆందోళన చెందవద్దు... ఎవరైనా ఇల్లు పోతుందని చెప్పినా వదంతులు నమ్మొద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కేలా చర్యలు తీసుకుంటా" అని ఎమ్మెల్యే ప్రకటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది

(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..డబిల్ గూడ గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ ఆధ్వర్యంలో..చెక్కుల పంపిణీ కార్యక్రమం అల్వాల బాల్రాజ్ కు ఇవ్వడం జరిగినదిపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే



లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ... చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది.అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ డబ్లుగూడ గ్రామం లో చెక్కులను రోగులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకుఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డబ్లుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుకందుల సమత ప్రకాష్,నడికుడ శివమహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులుఇంద్రమ్మ కమ్మటి అధ్యక్షులు,బొర్రా జనార్ధన్ ,గ్రామ సెక్రటరీ పుష్పలత ,మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# గోదావరి జలలతో చెరువులను నింపుతాం

### కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం అలింపురం గ్రామంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆ దేశాలతో తపాస్పల్లి రిజర్వాయర్ నుండి సిద్దిపేటకు వెళ్లే గేట్లను పూర్తిగా మూసివేసి బచ్చన్నపేట మండలానికి నిరు వచ్చే విధంగా గేట్లను తెరిపించి గోదావరి నీటితో చెరువులను నింపేందుకు అధికారులకు ఆదేశించారు తపస్పల్లి రిజర్వాయర్ నుండి వచ్చిన నీటితో ఆలింపూర్ చెరువు నింపారు చెరువు ముత్తడి పడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని గుడి చెరువు లోకి నీరు వెళు న్నాయి అదేవిధంగా మండల కేంద్రంలోని అన్ని చెరువులు కూడా నింపాలని ప్రతాప్ రెడ్డి ఆదేశించారు ఈ సందర్భంగా ఆలింపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు మరియు రైతులు చెరువుకట్ట వద్ద పుష్పార్చన చేసి గోదావరిజలాలకు పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్ ఉపాధ్యక్షులు పర్వతంపాపయ్య కొడవటూర్ దేవస్థానం కమిటీ డైరెక్టర్ మంతపూరి రాములు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డి పరమేశ్వర్ నజీర్ మరియు జ్యోతి బైరయ్య కాంగ్రెస్ నాయకులు బంధారం క్రాంతి కుమార్ గూడ రవీందర్ రెడ్డి పొన్న శేఖర్ చెంచు సిద్ధులు యాకుబ్ పాషా గూడెం రమేష్ రెడ్డి పారుపల్లి బాలయ్య ఉండని సంపత్ కొమ్ము శ్రీకాంత్ ఎలికట్ట కుమార నరసింహులు గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# దుర్గామాత.నవరాత్రులు ఉత్సవాలు.వేడుకలు



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం పారిశ్రామిక ప్రాంతం దుర్గామాత నవరాత్రులు సోమవారం ఈనెల 22వ తారీకు వచ్చే నెల రెండో తారీకు వరకు.నుండి భక్తుల సాయసాకారాలతో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చాలా ఘనంగా జరుపుకోవడం భక్తులు అధిక సంఖ్యలో మండప వద్దకు చేరుకొని ఎంతో వైభవంగా పూజలు చేసుకొని మొక్కులు తీర్చుకొని దుర్గామాత దీక్ష 41 రోజు 21 రోజు 11 రోజులు.దీక్షలు తీసుకున్న యువకులు చాలా ఎంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో ఉంటారు దేవీ నవరాత్రులు లు మండపాల దగ్గర ఎంతో ఆధునికంగా సుందరంగా డెకరేషన్ ఎంతో అద్భుతంగా చేసుకొని భక్తులు ఉత్సాహంగా ఈ అమ్మవారి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకుంటారు ఎంతో ఆనందంగా ఉంటారు అమ్మవారు అనుగ్రహం అందరికీ ఉండాలని పారిశ్రామప్రాంత భక్తులు ప్రజలను కోరుకుంటారు

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



హైదరాబాద్, సెప్టెంబర్ 22(ప్రజా గొంతుక )గిరిజన విద్యార్థి సంఘం (%+ూ%) ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇంటి ముట్టడి కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అక్రమ అరెస్టులతో భయపెట్టినా తమ ఉద్యమాలను అడ్డుకోలేరని స్పష్టం చేశారు.గిరిజన తెగల మధ్య చిచ్చురేపే ప్రయత్నంగా ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించాలనే కుట్రను తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఇద్దరు నేతలను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లంబాడీలపై జరుగుతున్న కుట్రలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఇంతటితో ఆగకుండా రాష్ట్రవ్యాప్తంగా అరెస్టయిన లంబాడా నాయకులు, కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా లంబాడా నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వద్యావత్ రమేష్ నాయక్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ బంజారా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాన్ శ్రీను, %వాూ% నాయకులు పుట్టగండి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భరత్ నాయక్, లక్ష్మణ్ పవార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్, గజా నాయక్, నరేష్ నాయక్, సుశీల బాయి, అచ్చి బాయి, పూని బాయి, హూని బాయి, రవి నాయక్ తదితరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో టాలీవుడ్ సినీ హీరో నారా రోహిత్ ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులోగల 11వ శతాబ్దపు శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు, కుమారుడు టాలీవుడ్ హీరో, నారా రోహిత్ ఆదివారం రాత్రి ఆలయంలోనే నిద్రించారు. సోమవారం ఉదయం నాలుగు గంటలకు లేచి ఆలయ ఆవరణలో స్నానమాచరించి, బ్రహ్మ ముహూర్తంలో స్వామి వారికి అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఛైర్మన్ గోపాల్ రెడ్డి, హీరోను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. హీరో రోహిత్ మాట్లాడుతూ మరకత శివాలయంలో అభిషేకాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని, చల్లని వాతావరణంలో ఆలయ పరిసరాలు బాగా ఉన్నాయన్నారు. మరల సమయం చూసుకుని కుటుంబ సభ్యులతో మరకత శివాలయానికి వస్తానని పేర్కొన్నారు.




# జోగులాంబ జోన్ డీఐజీ ఆకస్మిక తనిఖీ

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 22: జోగులంబ జోన్ డీఐజీ చౌహాన్ సోమవారం మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసరాలను, రికార్డులను సమీక్షించారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో దొంగతనాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో అడిషనల్ ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ గాంధీ నాయక్, మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దపులినాగారం రోడ్డు బాగు చేయాలని జాగృతి వినతి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22: )రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులినాగారం ప్రధాన చౌరస్తా రహదారి బాగు చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి నాయకులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పించారు.పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ:-గ్రామంలో రోడ్డు డామేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జాగృతి తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అతను మాట్లాడుతూ ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా కనీస సదుపాయాలు కూడా అందకపోవడం దారుణం. వర్షాకాలం వచ్చేసరికి పరిస్థితి మరింత దారుణంగా మారి,ప్రమాదాలకు దారి తీస్తుంది.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మేము కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు వెంకటేష్ యాదవ్,శ్రీకాంత్,సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ మండలంలో భారీ వర్షం బీభత్సం:

## చెరువులు, వాగులు పొంగి ప్రవహించాయి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి, మహమ్మదాబాద్ సెప్టెంబర్, 22మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ గాలివాన కారణంగా రహదారులపై చెట్లు కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.





మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో కొత్తచెరువు కాలువ తెగడంతో నీరు ఊరి చెరువులోకి, అలాగే గ్రామంలోని కొన్ని ఇళ్లలోకి ప్రవహించింది. దీంతో ఆ ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి.ఇదే సమయంలో, గాధిర్యాల్ గ్రామం నుంచి మహబూబ్‌నగర్‌కు బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి ఊరి చెరువు అలుగులోకి చిక్కుకున్నాడు. ప్రవాహ ఉధృతికి తట్టుకోలేక బైక్ కొట్టుకుపోయినప్పటికీ, సమీపంలో ఉన్న గ్రామస్తులు అతన్ని సురక్షితంగా కాపాడారు.ఈ సంఘటనను పరిశీలించేందుకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అహ్మద్ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. భారీ వర్షాల సమయంలో వాగులు, చెరువుల ప్రవాహాల్లోకి ఎవరూ వెళ్లవద్దని, వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో సురక్షితంగా ఉండేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలను కోరారు.

# మనసాక్షిగొంతుక ఎఫెక్ట్......

## కోలాన్ గూడా.. గ్రామస్తులతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### పేపర్లో వచ్చే వార్తలకు స్పందించి.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి



మన సాక్షి గొంతుక

అధికారులల్లో మార్పు వచ్చేది ఎప్పుడు ...
గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు మార్గాన వెళ్లాలంటే గ్రామస్తులకు చుక్కలు చూసినట్లుగానే ఉంది రోడ్లపై కంకర పైకి తేలి మూలమలుపుల దగ్గర బైకులపై కింద పడుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోని అధికారులు ముఖ్యంగా.. ఎమ్మెల్యే దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినప్పటికీ గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు పరిష్కారం దొరకకపోవడంతో.. గ్రామస్తులు.. ఇకనైనా అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మనమత్తులు చేయాలని కోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించుకోకపోవడంతో... గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మహేశ్వరం కందుకూర్ మధ్యలో... ఫ్యూచర్ సిటీ ఉంది అంటూ ఎంతో గొప్పగా చెప్పుకునే... గ్రామాలకు ఆనుకొని ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో.. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని శాశ్వత పరిష్కారం చూపిస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు

29 Aug 2025 - Page 5



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా నుండి ఎలిమినేట్ వరకు రహదారి పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంకర పైకి తేలి మూలమలుపులలో బైకులు బోల్తా పడుతున్న రహదారి మరమ్మతులు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎన్నిసార్లు ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు చెప్పిన పట్టించుకో లేదు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధి చెబుతున్న ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామ రహదారి ఈ విధంగా ఉండడం దారుణమని ఇకనైనా అధికారులల్లో మార్పు వచ్చి వెంటనే రోడ్డు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ పేపర్లలో వచ్చిన వార్తలకు గ్రామంలో ఉన్న పెద్దలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. కొలాన్ గూడా... గ్రామస్తులతో అక్కడ ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుని వెంటనే దీనికి శాశ్విత పరిష్కారం చూపిస్తానని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి.. ఒక నెల రోజులలో.. ఈ యొక్క రోడ్డు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు మాజీ సర్పంచ్ గీతా గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు గురికల బీరప్ప, కర్రె బాలకృష్ణ, బండ వేణు, వెంకటేష్, రవీందర్, వి కుమార్ శ్రీకాంత్ రమేష్ ప్రవీణ్ విక్రం శ్రీనివాస్ సేలం రాజశేఖర్ నరేష్ విజయ్ శంకర్ అరవింద్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# పాల్వాయి లో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలోని పాల్వాయి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి అవతారం బాల త్రిపుర సుందరి దేవి మొదటి రోజు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గమ్మకు గ్రామ పూజారి నిమ్మగడ్డ సత్యనారాయణ విశేష అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను పూలతో అమ్మవారిని అలంకరించారు. భవాని మాలాధారులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారి ని ఊరేగింపుగా ఘనంగా మేళాల తాళాల నడుమ డప్పు చప్పుల మధ్య గ్రామ ప్రజలు మహిళా మణులు మంగళ హారతులతో ఎంతో భక్తి శ్రద్దల మధ్య అమ్మవారి విగ్రహాని ఊరేగింపుగా సాగింది. ఈ నవరాత్రులు అమ్మవారు నిత్యం భక్తులకు భక్తాంజనేయ దేవాలయం మరియు కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయం నెలకొల్పిన అమ్మవారు శైలిపుత్రి అవుతారంలో దర్శనం ఇవ్వనున్నారు.అన్ని విజయదుర్గ సేవాసమితి నవదుర్గ సేవాసమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం గొల్లపెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి

# శరన్నవరాత్రి ఉత్సవాలు:

### మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరంసెప్టెంబర్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపిన సందర్భంగా,అమ్మవారికి మొదటి పూజ అనంతరం మాజీ మేయర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దర్శించుకున్నారు.ఉత్సవంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,ఎర్ర జైహింద్,మరియు నాయకులు టేకుల శశిధర్ రెడ్డి,వంగేటి కొండల్ రెడ్డి,టేకుల సుధాకర్ రెడ్డి,తూళ్ళ నరహరి గౌడ్,ఇక్కడే కొండల్,గండికోట యాదయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఉత్సవం సాంప్రదాయ రీతిలో,భక్తిభావంతో జరగడం విశేషం.






# దసరా బంపర్ ఆఫర్ ప్రకటించిన ఎదులపురం సాయికుమార్

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని (నల్లగుట్ట) సమీపంలో ఉన్న లాంగ్ జోన్ ఫ్యాషన్స్ డ్రెస్సెస్ షాప్ ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకంగా కస్టమర్లకు ఆకర్షణీయంగా షాప్ ఓనర్ ఎదులాపురం సాయికుమార్ బంపర్ ఆఫర్ ప్రకటిస్తారు అదేవిధంగా ఈసారి కూడా 1000 రూపాయల పైన డ్రెస్సులు కొనుగోలు చేసిన వారి పేరు కూపన్ ద్వారా తీసి దసరా స్పెషల్ గా వైన్ ఫుల్ బాటిల్ ఆఫర్గా పెట్టారు ఈ ప్రకటన చూసిన మండల స్థానిక కస్టమర్లు ఆకర్షితులై కస్టమర్లు దసరాకు డ్రస్సులు కొనుగోలు చేస్తున్నారని లాంగ్ జోన్ ఫ్యాషన్స్ డ్రెస్సెస్ షాపు యజమాని సాయికుమార్ తెలిపారు.



## ఎంబిబిఎస్ సీటు సాధించిన

# మనీషాకు ఘన సత్కారం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో  సీటు సాధించింది.మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థిని కావటంతో పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెను శాలువా,మెమెంటోతో ఘనంగా సత్కరించారు.మనీషా ముమ్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు.ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్  సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్,ఉపాధ్యాయులు రేణుక,పార్వతి,సురేష్,కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కోసం పోరాటాలు చేసేది ఎర్రజెండా



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులారా మండలంలో హద్దు అదుపు లేకుండా అక్రమ మైనింగ్ రవాణా జరుగుతుంటే తెలంగాణ సంపదను ఆంధ్ర రాష్ట్రానికి తరలి పోతుంటే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుంటే అధికార పార్టీ నాయకులు అడ్డు కోవాల్సింది పోయి సిపిఎం పార్టీ చేసే పోరాటాలను విమర్శించటం సరైన పద్ధతి కాదని అభివృద్ధికి సిపిఎం పార్టీ వ్యతిరేకం కాదు అభివృద్ధి కోసం పోరాటాలు చేసేది ఎర్రజెండా మాత్రమే అభివృద్ధి పేరుతో అక్రమాలు చేస్తే ప్రకృతి సంపదను తోడేస్తే సహించేది లేదు. అడ్డుకుంటాం ఆపుతాం ఆందోళన చేస్తాం పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు.మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధి నుండి అక్రమ మైనింగ్ కు వ్యతిరేకంగా మట్టి మాఫియాపై చర్యలు చేపట్టాలని అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా చైతన్య పాదయాత్రను సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి పెసరమల్లి ఇమలమ్మ, సీనియర్ నాయకులు మంత్రియా జెండాను ఊపి ప్రారంభించారు.జమలాపురం నుండి ఎర్రుపాలెం వరకు ఏడు కిలోమీటర్లు సాగిన ఈ పాదయాత్రలో పాల్గొన్న వారికి ప్రజలు స్వాగతాలు పలికారు.తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం జరిగిన సభకు మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షత వహించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, ప్రవేట్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుమ్మ ముత్తారావు,సత్తెనపల్లి నరేష్,గొల్లపూడి కోటేశ్వరరావు నల్లమోతు హనుమంతరావు, సగుర్తి సంజీవరావు,గామాసు జోగయ్య,ఆంబోతు వెంకటేశ్వర్లు,రామిశెట్టి సురేష్,షేక్ నాగుల్ మీరా,మేడగాని తిరుపతిరావు,షేక్ లాల, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య,బేతి శ్రీనివాసరావు,చిత్తూరు కిషోర్, కూడెల్లి నాగేశ్వరరావు,గౌర్రాజు రాములు,అజ్మీర చంద్రు,రామిశెట్టి కోటేశ్వరరావు,లగడపాటి అప్పారావు,చెరుకుపల్లి కుమారి తదితరులు పాల్గొన్నారు.



### మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ

## ఆసుపత్రిలో పరిసరాల శుభ్రత

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ ఇచ్చిన వివిధ కార్యక్రమలలో స్వచ్ఛాభారత్ కార్యక్రమం కూడ ఒకటి, బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం యాచారం లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వాటర్ ట్యాంక్ పరిసరాలలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో మాజి అధ్యక్షులు తాంద్ర రవీందర్,బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్,నారిమల్ల రమేష్,గొరిగే బీరప్ప, పుప్పాల శాంతి కుమార్,నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి,పల్లపు రవి, పల్లపు విజయ్, జపాలా శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//కేవలం 5500 లాభాల వాటా ఇచ్చి చేతులులిదులుపుకోవడం కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమేఒక్క మాట కూడా ప్రస్తావించని గుర్తింపు సంఘంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయములో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం 5500 వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నాం ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చి 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం మిగతా నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా కార్మికుల సొమ్ము ఏ దారివైపు మళ్ళిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన.%జీూజ% ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా 5500 రూపాయలు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయాదాక్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నా

## మందకృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయండి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 22 హైదరాబాద్ ఈనెల 24న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించే సిపిహెచ్పిఎస్, విహెచ్పిఎస్,ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 24న ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండలం అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ అన్నారు,స్థానిక కాంగ్రెస్ ప్రభుత్వం,ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచకపోవడంతో భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే దిశగా ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వికలాంగులు, పెన్షన్‌దారులు పెద్దఎత్తున ఈ సభకు తరలిరావాలని రఘు మాదిగ పిలుపునిచ్చారు.



## ఎస్సై వీరేందర్ ను సన్మానించిన నాగలవంచ గ్రామస్తులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని ఎస్ఐ వీరేందర్ ను మండల పరిధిలోని నాగులవంచ గ్రామస్తులుశాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,జిల్లా కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య,బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు,సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లంపల్లి అప్పారావు,ఆదర్శ రైతు కిలారి చంద్రయ్య,యాదవ సంఘం అధ్యక్షులు ఇమ్మడి కాశయ్య, గ్రామస్తులు తోట శేషయ్య,తోట వెంకటరావు తదితరులు ఉన్నారు.

## పసుపులేటి వినోద్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలి యువత డిమాండ్....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 22 హైదరాబాద్ స్వర్గీయ పసుపులేటి చలమయ్య వారసుడు పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు సేవ చేయాలని రాజంపేట యువత కోరుకుంటుంది. అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ అనేక సేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొంటూ పేదలకు ఎటువంటి ఆపద వచ్చిన నేనున్నా అంటూ సహాయం చేస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే పేదవాడి కళ సహకారం అవుతుందని వారు కోరుకుంటున్నారు.చిరు ప్రాయంలోనే సేవ చేయాలనే సంకల్ప బలం ఆయనకి జీవితంలో ముందడుగు అయినది. అదే త్యాగ సేవా హృదయంతో ఆనాదలకు దీనులకు దిక్కులేని వారికి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అబగ్యులకి కళ్ళు లేని వారికీ ఇంకా ఎందరో అటువంటి దుర్భర జీవితం అనుభవిస్తున్న వారికీ అన్ని తానే కొడుకుగా తమ్ముడిగా తన సొంత ఖర్చులతో సహాయం చేస్తున్న మరియు పేదవారు ఎవరైనా హాస్పిటల్ నందు ఉన్న కూడా వారి వైద్యానికి వారి మందుల ఖర్చులకు తన వంతు సహాయంగా ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలబడుతున్న పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి పసుపులేటి బ్రహ్మయ్య అలనాడు చేసిన సేవలు తన సేవగా చేసి ప్రజల మన్ననలు పొందాలని రాజంపేట యువత కోరుకుంటుంది.



# అభివృద్ధి మాన కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 22 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో సోమవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చొరవతో అభివృద్ధి సోమవారం 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనుల కొరకు చేశతదుపరి మండల కేంద్రంలో 10 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో ఫంక్షన్ హాల్ కొరకు శంకుస్థాపన చేశారు తదుపరి 10 లక్షల నిధులతో స్మశాన వాటిక శంకుస్థాపన చేశారు.దమ్మన్నపేట గ్రామంలో 5 లక్షల నిధులతో అంగన్వాడీ పనులకి శంకుస్థాపన చేశారు,ఆత్మకూరు గ్రామంలో 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులకి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 5 లక్షల నిధులతో భీరయ్య గుడికి దారి పనుల కొరకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ట్రెండ్ మెన్స్,కిడ్స్,స్పోర్ట్స్ వేర్ బట్టల షాపు ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ నాంపల్లి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ట్రెండ్ మెన్స్,కిడ్స్, స్పోర్ట్స్ వేర్ బట్టల షాపును సోమవారం పాస్టర్ మాచ్యుస్, ప్రొప్రైటర్ ఎం.దేవేందర్ తల్లిదండ్రులు మద్దిమడుగు సంజీవ-బంగారమ్మలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యూట్రెండ్ మెన్స్, కిడ్స్,స్పోర్ట్స్ వేర్ ప్రొప్రైటర్ ఎం. దేవేందర్ మాట్లాడుతూ మా వద్ద యూత్ మరియు కిడ్స్, స్పోర్ట్స్ కు సంబంధించిన అన్ని రకాల బ్రాండెడ్ జీన్స్,టీషర్ట్స్,షర్ట్స్, ఫార్మల్ పాంట్స్ సరసమైన ధరలకు లభిస్తాయని,గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మా బట్టల షాపును మండలంలోని పరిసర ప్రాంతాల ప్రజలు సందర్శించి మా వ్యాపార అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి పెద్దులు,ముడుసు పెద్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోతి కరిచిన బాధితులకు అండగా రాజారం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు..



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన బాధితులకు చేకూరి జానమ్మ, నాగమ్మ లకు సోమవారం రాజారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టి తరుపున ?10,000/- (ఒక్కరికి ?5000/- చొప్పున)లి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధితులు గ్రామ %దీ=ూ% నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కోతుల, కుక్కల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలి : గ్రామస్తుల డిమాండ్.రాజారం గ్రామంలో కోతులు కుక్కలు గుంపుగా తిరుగుతూ చిన్నపిల్లలు, వృద్దులను ఇబ్బందులకు గురించేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఇంట్లో వున్నా ధాన్యన్ని, వస్తువులను చిందరావందర చేస్తూ గ్రామ ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నాయి. కావున అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 22 హైదరాబాద్ ఇందిరమ్మ ఇండ్లు,పాడి గేదెల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని అర్హులైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకే పెద్ద పీట వేస్తున్నారని, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ కోరారు.ఈ మేరకు అర్హులైన నిరుపేదల దరఖాస్తులను డీఎస్పీ, డీబిఎఫ్,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసులోని జూనియర్ అసిస్టెంట్ సందీప్ కు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెందిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ వారికే ప్రాధాన్యత కల్పించి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారని ఈ విషయం నిన్న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసిన నిజనిర్ధారణలో తేలిందని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే పారదర్శకంగా జరగాలని, పార్టీలకతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని ప్రశ్నిస్తున్న ప్రజాసంఘాల నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అంచవేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులారా ఖబర్దార్ ,ప్రశ్నించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని,ప్రజాస్వామ్యం విలువలకు స్ఫూర్తి అని, మీ అక్రమాలను ప్రశ్నిస్తే జీర్ణించు కోకుండా బెదిరింపులకు పాల్పడతూ తప్పుడు ఆరోపణలు చేస్తారా అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మైదం రవి మహారాజ్ ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిఎస్పి మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, జిల్లా నాయకుడు ఎస్కే సలీం, నాగయ్య పల్లె గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి రాజశేఖర్,మాదాసి సరిత తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు పంచాలి...



మన సాక్షి గొంతుక/తొర్రూరు సెప్టెంబర్ 22. తొర్రూర్ పట్టణ కేంద్రంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు దశల వారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుణగంటి రాజయ్య అన్నారు. నాలుగవ రోజు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర లబ్ధిదారులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన లబ్ధిదారులతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజన్న మాట్లాడుతూ..గత మూడు నెలలుగా డబుల్ బెడ్ రూమ్ లో ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు పంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అనేక దఫాల ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కూడా ప్రభుత్వం నుండి గాని, అధికారుల నుండి గాని ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.45 రోజులు సమయం ఇచ్చిన అధికారులు ఎక్కడ జాడ కనపడడం లేదని, ఎప్పటి వరకు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడతారు అనుకుంటే, అధికారులు కూడా అబద్ధాలు చెప్పేవారు అయ్యారని వారు సందర్భంగా గుర్తుకు చేశారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కడితే గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు పంచలేదు.ఇప్పుడు ఎన్నికైన ప్రభుత్వం సుమారు రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడా ఈ డబల్ బెడ్ రూమ్ లను పంచడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని,వాటిని వెంటనే అర్హులైనటువంటి లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ,లబ్ధిదారులందరినీ కలుపుకొని దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేయాలని వారు అన్నారు. ఈనెల 23న పట్టణ కేంద్రంలో లబ్ధిదారులందరితో కలిసి ర్యాలీ నిర్వహించాలని,27వ తేదీన ఆర్డీవో ఆఫీస్ ముందు నిర్వహించే మహాధర్నా కు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరి కలుపుకొని మహాధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల కమిటీ సభ్యులు జముల శ్రీను, డొనక దర్గయ్య,ఎండి నజీర్, తిమ్మిడి రవి, గడల మల్లయ్య, సాయిలు, ధర్మయ్య, ఎండి షమీనా, శోభ, వరలక్ష్మి ,శ్రీలత , రెడ్డెబోయిన అరుణ, రేణుక , నాగమణి ,అమీనా, సౌజన్య, యాకమ్మ ,కమలమ్మ, స్వరూప భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## పాలధార గద్దర్ యాది లో పాట అనే పాటల పుస్తకంలో కొమ్ము రమేష్ పాట

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హిమాయత్ నగర్ ముగ్దుం భవన్. పాలధార గద్దర్ యాదిలో పాట అనే పాటల సంకలనంను ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం సార్ ప్రొఫెసర్ కాసిం సార్ అల్లం నారాయణ ప్రముఖుల చేతులు మీదుగా ఈ పాటల పుస్తకాన్ని అందడం జరిగింది ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం తిరుమలాపాలెం గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కవి రచయిత గాయకులు కొమ్ము రమేష్ రాసిన పాట ముద్రించడం జరిగింది గద్దర్ ఫౌండేషన్ సూర్యం గారి సారధ్యంలో ఈ సంకలనం రూపొందించుకుంది ప్రజాయుద్ధ నౌక మా గద్దర్ అన్న ఓ ప్రజా సమస్యలపై పోరాటపాటవో అనే పాటను ఖమ్మం జిల్లా కొమ్ము రమేష్ రాశారు ప్రముఖ కవుల రచయితల సరసన ఈ పాటకు చోటు దక్కటం నా అదృష్టంగా భావిస్తున్నానని కొమ్ము రమేష్ అన్నారు నా ఎదుగుదలకు సహకారాన్ని ఇచ్చిన నా శ్రేయోభిలాషులు కళాకారులు మిత్రులకు ఆత్మీయ స్నేహితులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని పాటలు రాస్తానని ఈ పాట నాపై మరింత బాధ్యతను పెంచిందని కొమ్ము రమేష్ మాట్లాడారు ఈపాటే కాదు గతంలో ప్రస్తుత ప్రభుత్వాలపై సంక్షేమ పథకాలపై కొమ్ము రమేష్ పాటలు రాసి పాడాను అన్నారు

## కేసిఆర్ ముందుచూపుతోనే చెరువులకు జలకళ...



మన సాక్షి గొంతుక /తొర్రూరు సెప్టెంబర్ 22.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ దూరదృష్టితో కాలువలను పునరుద్ధరించడంతో చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య పేర్కొన్నారు.ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో తొర్రూరు పెద్ద చెరువు మత్తడి పోయడంతో రైతులు ఆనందోత్సవాలతో మత్తడి వద్ద గంగమ్మ తల్లికి పసుపు,కుంకుమ, పువ్వులు,చీర,చాట లను సమర్పించి పూజలు చేసుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్సారెస్పీ కాలువల ద్వారా వర్షాలకు సంబంధం లేకుండా చెరువులు నిండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులు ఎరువులు,యూరియా లాంటి సదుపాయాలు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షంతో చెరువులన్నీ ఉప్పొంగే పరిస్థితి రావడంతో రైతాంగం హర్షణ వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్,ధరావత్ జైసింగ్ నాయక్, కర్నే నాగరాజు, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న,పేర్ల జంపన్న, మంగళపల్లి అశయ్య,రాయిశెట్టి ఉపేందర్, కొలుపుల ఉప్పలయ్య,ఇండ్ల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు





## అమ్మవారి కృప కటాక్షం నియోజకవర్గ ప్రజలపై ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:శ్రీశ్రీశ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామంలో డ్రీమ్ బాయ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీ బాలత్రిపుర సుందర దేవి అమ్మవారికి ప్రత్యేక పూజ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి ఆశీర్వాదం పొందిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృప దీవెనలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, రైతులు, పాడి పంటలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, భక్తులను సల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జెబి వెంకట్ రెడ్డి-దీపిక రెడ్డి దంపతుల తో పాటు నిర్వాహకులు గుత్తా రాజశేఖర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,నాగరాజు గౌడ్,బాలకృష్ణ,శ్రీకాంత్ ,కరుణాకర్ జగదీశ్ ,సాయి కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాలకు గ్రాస్ కట్టర్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగుడా ,పోచారం, వెలిమినేడు,తులేకలన్, కప్పాడు,తుర్కగుడా, చెర్లపటేల్ గూడ,కర్ణంగుడా గ్రామ పంచాయితీలకు గ్రాస్ కట్టర్, గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి,ఆయా గ్రామంలో మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ గేమ్, ఆన్లైన్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, యువకులను విద్యార్థులను అప్రమత్తం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనం చెల్లించాలని కోరారు. ఇదే క్రమంలో గ్రామాలని,పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పారిశుధ్య కార్మికులను కోరారు. ఈ సందర్భంగా అందరికీ అడ్వాన్స్ సద్దుల బతుకమ్మ ,విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8 గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## ఉన్నత చదువులకై విదేశీ (లండన్) ప్రయాణం

మన సాక్షి గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి (సాగర్) మండలం,తిరుమలగిరి సాగర్ వాస్తవ్యులు మన ప్రజా సేవకుడు పగడాల సైదులు యాదవ్ - పున్నమ్మ దంపతుల కుమారుడు పగడాల అన్వేష్ యాదవ్ ఉన్నత చదువులకై విదేశాలకు (లండన్) వెళ్లిన అన్వేష్ యాదవ్ ఉన్నత విద్యనభ్యసించి పై చదువులన్నీ పూర్తి చేసుకొని ఎంతో ఉన్నత స్థాయిలో ఎదిగి జీవిత ప్రయాణంలో ఎదురొచ్చే కష్టము అన్నింటిని ఎదిరించి మధుర అనుభవాలను అనుభవిస్తూ తమ జీవిత ప్రయాణాన్ని ఒక పూల బాటగా ఎంచుకొని ముందుకు సాగిపోవాలని కోరుకుంటున్న స్నేహ బృందం, కుటుంబ సభ్యుల సిస్టర్ పగడాల అనుష , కొట్టే రవి రైల్వే సెంట్రల్ డిపార్ట్మెంట్.

## అమెరికా వాషింగ్టన్ లో తెలంగాణ బతుకమ్మ సంబరాలు



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక) అమెరికా రాజధాని వాషింగ్టన్ లో డిసి లో తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా పాల్గొన్నారు కార్యక్రమంలో. తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్మారెడ్డి సత్యనారాయణరెడ్డి కుమారుడు కాంగ్రెస్ ఎన్నారై సెల్ ప్రెసిడెంట్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి నేతృత్వంలో ఘన స్వాగతం పలికారు.. ఈ కార్యక్రమంలో ఎన్నారై ప్రెసిడెంట్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి పోచంపల్లి తిరుపతిరెడ్డి కృష్ణారెడ్డి నాగేందర్ మాధవరం తిరుమలరెడ్డి మూర్తి కుమార్ పాశం శ్రీనివాస్ సోమిరెడ్డి రాజశేఖర్ మద్ది ప్రవీణ్ పాల్ రెడ్డి రఘుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి సెప్టెంబర్ 21 నుండి సెప్టెంబర్ 28 వరకు తెలంగాణ బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయాలను విదేశాలలో ఉన్న తెలంగాణ బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్నారు

# సమస్యలపరిష్కారానికి తగు ప్రశ్నావళి.

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరం మూడవ రోజున వాలంటీర్స్ కు సమస్యల సాధనకు తగు పరిష్కారానికి వీలుగా ప్రశ్నావళి 50 ప్రశ్నలతో అందజేసి వారి నుండి పరిష్కారం మార్గ సమాధానాలు తీసుకోవడం జరిగింది. పగలు గ్రామ యువతతో కలిసి వాలంటీర్స్ గ్రామంలో వివిధ మార్గాలలో స్వచ్ఛభారత్ నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కు వెదుళ్ళచెరువు గ్రామస్తులు కాంపాటి బాబురావు 50 భోజన ప్లేట్స్ గ్లాసులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ పీవో నారాయణరావు ఆధ్వర్యంలో దాత చేతుల మీదగా వాలంటీర్లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కాంపాటి బాబు, నేరేడు సత్యం, కళాశాల సిబ్బంది హాజరయ్యారు.









## మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం

### చెత్త గుట్టల్లో ముగిసిన నర్సరీ మొక్కల జీవితంఅధికారుల పర్యవేక్షణ లేక నిధుల వృథా

షాద్‌నగర్, సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామంలో నర్సరీలో పెంచిన మొక్కలు ఎండిపోవడంతో వాటిని గ్రామ శివారులోని చెత్త గుట్టల్లో పారబోసిన ఘటన గ్రామస్థులను కలచివేసింది. పంచాయతీ ట్రాక్టర్లలో? ఎండిపోయిన మొక్కలను చెత్త కుప్పల్లో పడవేస్తున్న దృశ్యం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపింది.నర్సరీలో సరైన పర్యవేక్షణ, నిర్వహణ లేకపోవడమే మొక్కలు ఎండిపోవడానికి కారణమని గ్రామస్తులు ఆరోపించారు. ఈ మొక్కల పెంపకం కోసం జాతీయ ఉపాధి హామీ నిధులను ఖర్చు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం మండలంలో ఉపాధి హామీ పనులపై ఆడిట్ జరుగుతున్న తరుణంలో, నిధుల వినియోగంపై ప్రశ్నలు రాకుండా ఉండేందుకే మొక్కలను రహస్యంగా చెత్త గుట్టల్లో పడేస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు

### ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)తిరుమలాయపాలెం మండలం లో మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు. కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోగా, అద్దెకు ఉంటూ, పిల్లల చదువు ఖర్చులు, వైద్య వ్యయాలు భరించలేని పరిస్థితి నెలకొన్నందున తక్షణ చర్యలు తీసుకుని జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






తిరుమలాయపాలెం మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. ఇంట్లో చిన్న చిన్న పిల్లలున్నారు, అద్దెదారుల ఒత్తిడి ఉంది, బజార్లో సరుకులు కొనే స్థితి లేదు. మేము పని చేస్తున్నామా లేక ఉచిత సేవ చేస్తున్నామా అన్న సందేహం వస్తోంది” అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు,శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా, దాన్ని నడిపిస్తున్న కార్మికులు మాత్రం వేతనాల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మిక సంఘం నేతలు దామల్ల భరత్, పల్లి ఉపేందర్, పసలాది అన్వేష్ మాట్లాడుతూ, “ప్రాజెక్ట్‌లో కష్టపడుతున్న వర్కర్లే జీతాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణం. మిషన్ భగీరథ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దామెల్ల భరత్, పల్లి ఉపేందర్, ఎస్.కె సైదు మీరు, మల్లికార్జున్, రవి, పసలాది అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, కిషన్, నందిపాటి. మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా ప్రారంభమైన దేవీనవ రాత్రోత్సవాలు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక )ఆధ్యాత్మిక శోభతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పిండిప్రోలు లో జరిగిన అమ్మవారి పూజలలో యంగ్ ఫర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో, మండపాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కలశ స్థాపన కార్యక్రమాలను అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించారు. అమ్మవారికి ఈ తొమ్మిది రోజుల పాటు జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నరని, స్థానిక ప్రజలు, ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరిస్తున్నావారికి కృతజ్ఞతలు తెలిపారు నవరాత్రులు ముగిసే వరకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, శాంతి, శ్రేయస్సును తీసుకురావాలని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి భక్తుని పైన ఉండాలని యంగ్ ఫర్ యూత్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పిండిప్రోలు యంగ్ ఫర్ యూత్ సభ్యులు పూజల మహేందర్ నాయిని నాగేశ్వరరావు పరికపల్లి సురేష్ జాల గణేష్ గుంత గాని మహేష్ దొంతగాని మహేందర్ చల్లా సురేష్ చామకూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాల ధ్వంసం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



షాద్ నగర్. మన సాక్షిగొంతుకగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై కొందుర్గు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ?గంగన్నగూడ గ్రామం నుంచి ఎదిర వరకు వేసిన బీటీ రోడ్డు ప్రారంభోత్సవ సందర్భంగా అప్పటి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. అలాగే, కొందుర్గు నుండి తంగేళ్లపల్లి వరకు, మరియు చెరుకుపల్లి, విశ్వనాథపూర్, తంగళ్ళపల్లి గ్రామాలకు సంబంధించిన రోడ్ల శిలాఫలకాలను కూడా ధ్వంసం చేశారు. రోడ్లకు సంబంధించిన సూచిక బోర్డులను కూడా తొలగించారు. ?ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ నాయకులు వెంటనే గంగన్నగూడ గ్రామానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే వాటిని తిరిగి పునరుద్ధరించాలని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.?పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ, ఎదిర మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోదరావు, టి. గోపాల్ రెడ్డి, కుమ్మరి బాలరాజ్, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కలిసి ఉద్యమిద్దాం.. కలం బలం చాటుదాం..

## టిడబ్ల్యూజేఎఫ్‌మహాసభలను విజయవంతం చేయాలనిజర్నలిస్టులకుపిలుపు





షాద్ నగర్. సెప్టెంబర్ 22(మన సాక్షి గొంతుక)కలిసికట్టుగా ముందుకు సాగుదాం.. కలం బలం ఏమిటో సమాజానికి చాటుదాం.. ప్రభుత్వ పెద్దలను, పత్రికా యాజమాన్యాలను కదిలిద్దాం.. దశాబ్దాలుగా మూలన పడిన సమస్యలను తీర్చుకుందాం.. అంటూ రంగారెడ్డి జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టు నాయకులు పిలుపునిచ్చారు. కందుకూరు మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ సన్నాహక సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆహ్వాన కమిటీ నాయకులు రఘుపతి, శేరిబాయి  గణేష్, జాతీయ సభ్యులు దేవేందర్, ఆహ్వాన కమిటీ సలహాదారు షాద్ నగర్ జర్నలిస్టు కేపీ, జిల్లా నాయకులు చంద్రశేఖర్, షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మల్లేష్ కందుకూరు స్థానిక జర్నలిస్ట్ నాయకులు పడక నరసింహ, కొరివి సురేందర్, శ్రీరాములు, ప్రచార కార్యదర్శి మహిళా జర్నలిస్టు రాజేశ్వరి,జిల్లాలోని ఆయా నియోజక వర్గాలకు చెందిన జర్నలిస్టు నాయకులు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన భారీ ఎత్తున జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా సభల ద్వారా జర్నలిస్టులందరికీ భీమా సదుపాయాన్ని అందుబాటులోకి తేవడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా జర్నలిస్టులందరికీ గృహ నిర్మాణాలకు స్థలాల కేటాయింపు పై ప్రధానంగా పోరాటం చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న జర్నలిస్టులకు వెంటనే ప్రత్యేక ప్లాట్లను, డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. ఆరోగ్యశ్రీ పథకంలో జర్నలిస్టులను చేర్చడంతో పాటు, ఆసుపత్రిలో వారికి ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతన చట్టం అమలు చేయాలన్నారు. జర్నలిస్టులు చేస్తున్న పనికి తగిన గౌరవ వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్టులకు దాడులు జరగకుండా రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేయనున్న మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ మేరకు విజ్ఞప్తి చేసి మహాసభల ద్వారా సమస్యలను సాధిస్తామని స్పష్టం చేశారు. షాద్ నగర్, చేవెళ్ల, మొయినాబాద్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శంషాబాద్, ఇబ్రహీంపట్నం తదితర మండలాల జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా మహాసభల సందర్భంగా చేపట్టాల్సిన ప్రణాళికలు కార్యక్రమ విషయాలను కూలంకుషంగా చర్చించారు. మహాసభ రంగారెడ్డి జిల్లా చరిత్రలో నిలిచిపోవాలన్నారు..

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22  // మన సాక్షి గొంతుక// అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తిరుమలాయపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్‌డిమాండ్ చేశారు. ? సోమవారం తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ,కొక్కిరేణి, దమ్మాయిగూడెం. గ్రామాలలో   ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా  తిరుమలాయపాలెం మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు.కౌలు రైతులు  ముందుగానే కౌలు చెల్లించి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు,అకాల వర్షాలతో కౌలు రైతులు అత్యధికంగా నష్టపోయారు, చాలా మంది ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ? రైతులు మొత్తం అప్పులపాలై తీవ్ర నష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రజావాణిలో సమర్పించిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రజావాణికి (40) ఫిర్యాదులు ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వరపరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (40) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ%-% 16, ఇతర శాఖలకు %-% 24, మొత్తం 40 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు  పాల్గొన్నారు.



# సబియా సుల్తానాను సన్మానించిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

### కొత్త తహసీల్దార్ రాజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి



షాద్‌నగర్, సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక)షాద్‌నగర్ పోక్సో కోర్టుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన న్యాయవాది సబియా సుల్తానాని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసబియా సుల్తానా వంటి ప్రతిభావంతులైన న్యాయవాదులు కీలకమైన బాధ్యతలు చేపట్టడం ద్వారా బాధితులకు న్యాయం చేకూరే అవకాశాలు మరింతగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. సమాజంలో మహిళలు, బాలికల రక్షణకు పోక్సో చట్టం ఎంత ముఖ్యమో, ఆ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లదేనని విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.ఇక మరోవైపు, కేశంపేట్ మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ రెడ్డి గారిని ఆమె ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజలకు న్యాయం జరిగేలా పరిపాలనలో పారదర్శకతకు కృషి చేయాలని ఆయనను కోరారు. ప్రజల అవసరాలు తీర్చే విధంగా సమర్థవంతంగా పాలన సాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పాల్గొని సబియా సుల్తానా, రాజేందర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా పలువురు నాయకులు, ప్రజలు ఈ సందర్భంగా హాజరై ఆనందం వ్యక్తం చేశారు

# రైతు రుణమాఫీ చేయాలి




మన సాక్షి గొంతుక/తొర్రూరు సెప్టెంబర్ 22.రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రెండు లక్షల పంట రుణమాఫీ ఇంతవరకు రైతాంగానికి పూర్తిగా జరగలేదు కానీ బ్యాంకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సుబ్బరామిరెడ్డి కి మాత్రం ఐదు వేల 700 కోట్ల రుణమాఫీ వెంటనే జరిగిపోయింది. దీనివల్ల దేశాల్లో ప్రజలకు తిండి పెట్టే రైతాంగం వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యం అయిన రైతాంగాన్ని మాత్రం ఆదుకొని ఈ ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల శ్రీమంతులకు మాత్రం రుణమాఫీ పేరు మీద పేద మధ్యతరగతి ప్రజలు దాచుకున్న డబ్బును మాత్రం రుణమాఫీ ఇచ్చి హక్కు వీళ్ళకు ఎవరిచ్చారు సుబ్బరామిరెడ్డి ఆస్తులు తాకట్టు పెట్టిన అతని ఆస్తులను జప్తు చేయకుండా ఆస్తులను వేలంపాట వేయకుండా ఐదు వేల 700 కోట్ల రూపాయలు ఇంత పెద్ద మొత్తాన్ని ఏ విధంగా మాఫీ చేయడం జరిగిందో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరియు బ్యాంకుల కూడా జవాబు చెప్పవలసిన పరిస్థితి చెప్పవలసి ఉన్నది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి  బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, అమ్మాపురం శాఖ కార్యదర్శి బూరుగు యాదగిరి, కంటయపాలెం కార్యదర్శి శ్యాంసుందర్, తొర్రూరు గ్రామ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న , గిరిజన సమాఖ్య నాయకులు అజ్మీర వీరన్న, పసుల యాకయ్య, మహిళా సంఘ నాయకులు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంజన్న గుంపులో కొలువుదీరిన దుర్గామాత







గంగారం మండలం సెప్టెంబర్ 22 ( మన సాక్షి గొంతుక) గంగారం మండలంలోని జంగాలపల్లి,అంజన్న గుంపులో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ దేవి దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజలో గంగారం ఎస్ ఐ రవికుమార్ పాల్గొన్నారు. పూజ అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఈ దేవి నవరాత్రి ఉత్సవ పూజకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని జంగాలపల్లి గ్రామంలోనీ కొమరం భీం యూత్ సభ్యులను అభినందించారు  మారుమూల గ్రామంలో  ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఎలాంటి చెడు అలవాట్లకు వెళ్ళొద్దని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  గ్రామ పటేల్ దానసరి సారయ్య దొర అల్లెం శివకృష్ణ గ్రామ పెద్దలు కేశవరావు సమ్మయ్య  యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.